ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 109 మంగళవారం 10-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

బొకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన వేడుకలు

శివపల్లిలో అంబరాన్ని అంటిన సంబరాలు

పండుగ వాతావరణాన్ని తలపించిన జన్మదిన వేడుకలు

యువత కేరింతలతో జోష్... అర్ధరాత్రి విజ్ఞన్నకు జన్మదిన శుభాకాంక్షలు



(ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

తనకురాజకీయప్రాతినిధ్యంకల్పించి,కౌన్సిలర్ గా చేసిన మా అన్న ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు విన్నూతన రీతిలో విజయ రమణారావు నివాసం ముందు అభిమానులు యువత, పార్టీ శ్రేణుల మధ్య సుల్తానాబాద్ మున్సిపల్ ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, యువ నేత గోదల సునీల్ రెడ్డి ల ఆధ్వర్యంలో వేదిక ఏర్పాటు చేసి, రాత్రి 12 గంటల కు విజ్ఞన్నకు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గురుతర బాధ్యతను నిర్వర్తించారు.అభిమానులు పార్టీ శ్రేణులు యువత మధ్య కోలాహలంగా, అట్టహాసంతో కేరింతలు వేస్తూ, అభిమాన నాయకునికి నెత్తికి కిరీటం ధరించి, చేతికి ఖడ్గం అందించి, అతి భారీ కేకును కట్ చేయించారు. ఉత్సాహ భరితంగా జరిగిన ఈ కార్యక్రమం దాదాపు గంటసేపు జరిగింది. ఎప్పుడు ఎక్కడ లేని విధంగా విజ్ఞన్న జన్మదిన వేడుకలను నివాసం ముందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, యువ నేత గోదల సునీల్ రెడ్డి మాట్లాడుతూ మా అభిమాన విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నిత్యం ప్రజా సేవలో తనదైన శైలిలో దూసుకుపోతూ, ఏమాత్రం వెనకడుగు వేయకుండా ప్రజాసేవ చేయడం గర్వకారణంగా ఉందన్నారు.

అలాంటి మంచి మనసున్న విజ్ఞన్న జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రానున్న రోజులలో విజ్ఞన్న మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, ప్రజాసేవలో ఓటమెరుగని నాయకునిగా ఉండాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని భాకం సాయికిరణ్ యాదవ్, గోదల సునీల్ రెడ్డి కొనియాడారు. రెండుసార్లు ఓటమి పాలు అయినా కానీ, ఏమాత్రం వెనుకడుగు వేయక, ప్రజాక్షేత్రంలో నిలిచిన ఏకైక గొప్ప వ్యక్తి విజయ రమణారావు అని తెలిపారు. రానున్న రోజులలో పెద్దపల్లి ఎమ్మెల్యేగా తిరిగి భారీ మెజార్టీతో గెలుపొంది మంత్రి పదవి వరిస్తుందని వారు తమ ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. ఈ జన్మదిన సంబరాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు, రాష్ట్ర యువ నేత దుగ్యాల సంతోష్ రావు తో పాటు పార్టీ శ్రేణులు అభిమానులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మానవీయ కోణంలో ప్రజా సమస్యల పరిష్కారం

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

జిల్లా అధికారులు ప్రతివారం టూర్ డైరీ సమర్పించాలి

19న ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

ప్రజల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి, వాటికి సత్వర పరిష్కారం చూపడమే ప్రజావాణి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. అర్జీల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు కచ్చితమైన సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో వస్తున్న ప్రతి అర్జీకి తప్పనిసరిగా రసీదు అందిస్తున్నామని పేర్కొన్నారు.

ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష.. ప్రజావాణి కార్యక్రమానంతరం పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. అత్యధిక దరఖాస్తులు పెండింగ్లో ఉన్న జిల్లా పంచాయతీ, పంచాయతీరాజ్, రిజిస్ట్రేషన్, విద్యుత్ శాఖ ఆర్టీసీ ఇరిగేషన్ తదితర శాఖల అధికారులను దరఖాస్తుల స్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి దరఖాస్తులపై ఎట్టి పరిస్థితులను నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు. ప్రతి దరఖాస్తు ను క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించి అర్జీదారుకు సమాచారం తెలియజేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం చేయలేని అర్జీలు వస్తే దరఖాస్తుదారులకు వివరంగా తెలియజేయాలని పేర్కొన్నారు. సీఎం ప్రజావాణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్ కోర్టు కేసులను పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

4,880 అర్జీలకు పరిష్కారం.. 2026 మే నుంచి అక్టోబర్ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 5,943 అర్జీలు స్వీకరించగా, వాటిలో 4,880 అర్జీలను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ కారణాలతో 1,063 అర్జీలు పెండింగ్లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో వెలువడుతున్న ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి ముగిసిన వెంటనే డీపీఆర్వో కార్యాలయం నుంచి మీడియా ప్రతినిధులకు ఫొటోలు సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి నిర్వహణలో పారదర్శకత, అర్జీల పరిష్కారం, మీడియా సమన్వయానికి ప్రాధాన్యం ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లా అధికారులు ప్రతివారం టూర్ డైరీ సమర్పించాలి.. అన్ని శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు ప్రతివారం తమ టు డైరీ జిల్లా రెవెన్యూ అధికారికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాబోయే వారంలో నిర్వహించవలసిన పనులపై అడ్వాన్స్ టూర్ ప్రోగ్రాం డైరీ సిద్ధం చేసుకోవాలని, వారం తర్వాత అధికారుల టూర్ డైరీని సమర్పించాలని తెలిపారు. జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహిస్తామని, క్షేత్రస్థాయి సందర్శనలో అధికారులు ప్రజా అవసరాలను సమస్యలను గుర్తించి జిల్లా యంత్రాంగం నిర్వహించి చర్చించాలని తెలిపారు. అంతిమంగా ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా అధికారుల క్షేత్ర సందర్శన ఉండాలని అన్నారు.

19న ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి.. ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నిర్మాణం పూర్తయిన వివో గ్రామపంచాయతీ అంగన్వాడి పాఠశాల తరగతి గదులు వంటి ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోనూ పనులు పూర్తయిన వివిధ భవనాల ప్రారంభోత్సవాలు ఉంటాయని అన్నారు.

ఆరేపల్లి సర్వేష్‌ను అభినందించిన కేసీఆర్

400 కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేపట్టిన సర్వేష్





(ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

తెలంగాణ రాష్ట్రం కు ముఖ్యమంత్రిగా మళ్లీ కేసీఆర్ రావాలని పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ కు చెందిన ఆరేపల్లి సర్వేశ్ మేడిగడ్డ నుండి కొండపోచమ్మ సాగర్ వరకు 400 కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేపట్టి కెసిఆర్ ను కలిశారు.. ఈ సందర్భంగా సర్వేశ్ ను కేసీఆర్ అభినందించారు. రైతులకు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం తాగునీరు సాగునీరు అందించాలని, అలాగే పూర్తిస్థాయిలో విద్యుత్తు సరఫరా చేయాలని ఈ సైకిల్ యాత్ర చేపట్టడం జరిగిందని ఆరేపల్లి సర్వేష్ తెలిపారు.... 400 కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేపట్టడం పట్ల సర్వేశ్ కు సోమవారం స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు...

అభివృద్ధి చేయాలనే తపనతో పని చేస్తున్నాం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

కరీంనగర్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనే తపనతో అహర్నిశలు కష్టపడుతుంటే... కొంత మంది తమ కాళ్లలో కట్టెలు పెట్టి అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా కేంద్రం అనేక పనులకు నిధులు మంజూరు చేసినా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో ఆ నిధులన్నీ మురిగిపోయి అభివృద్ధి ఆగిపోయిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలంలో డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించలేకపోయిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అమ్రుత్ స్కీం కింద రూ. 17 కోట్లు, యూసీఎఫ్ స్కీంలో భాగంగా రూ. 80 కోట్ల నిధులతో పనులు మొదలు పెడుతున్నామని చెప్పారు. అందులో భాగంగా రూ. 17 కోట్లతో టెండర్ పనులను ప్రారంభిస్తే... లేనిపోని వివాదాలు సృష్టించి అడ్డుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ ప్రజలతోపాటు అభివృద్ధిని కాంక్షించే వాళ్లంతా వాస్తవాలు గ్రహించాలని, చిల్లర వేషగాళ్ల ట్రాపులో పడొద్దని కోరారు. ఈరోజు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు, స్థానిక నేతలతో కలిసి కరీంనగర్ లో పలు అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రాంనగర్ డివిజన్ లో రూ. 1.5 కోట్ల వ్యయంతో రూపొందించిన బాక్స్ టైప్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే....

అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కళ్లు. గతంలో జరిగిన పరిస్థితికి, ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధికి ఉన్న తేడాను గమనించండి. కేంద్రం నుండి నిధులు తేవడంతోపాటు మ్యాచింగ్ గ్రాంట్ మంజూరుతో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో సహకరిస్తోంది.

డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం అమ్రుత్ స్కీం కింద రూ. 17 కోట్లతో పనులకు టెండర్ పనులు స్టార్ట్ అయ్యాయి. యూసీఎఫ్ కింద మరో రూ. 80 కోట్లతో ఈ సమస్యను



పరిష్కరించబోతున్నం. ఈ పనులకు సంబంధించి టెండర్ ప్రాసెస్ మొదలైన క్రమంలో ఈ అంశాన్ని వివాదస్పదం చేసి ఆ పనులను అడ్డుకునేందుకు కొన్ని శక్తులు పదేపదే కుట్రలు చేస్తున్నాయి. పని చేసే వాళ్ల కాళ్లల్లో కట్టెలు పెడుతూ ఇబ్బంది పెడుతున్నాయి. వాళు అధికారంలో ఉన్నప్పుడు పని చేయరు. ఇప్పుడు మేం చేస్తుంటే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయి. అట్లాంటి వాళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది. టెండర్ పనుల విషయంలో నిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరించాలి. గతంలో కరీంనగర్ మేయర్ గా డి.శంకర్ ఉన్న సమయంలో ప్రతి చోట డెంగ్యు ఉందంటూ లేనిపోని వివాదాలు సృష్టించి, దుష్ప్రచారం చేసి కరీంనగర్ పేరును చెడగొట్టేందుకు యత్నించారు. దయచేసి చిల్లరగాళ్ల ట్రాపులో పడొద్దు. మేం అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నాం. చిల్లర వేషాల వేసే వాళ్ల గురించి టైం వేస్ట్ చేసుకోవద్దు. ఎందుకంటే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంవల్ల బీఆర్ఎస్ హయాంలో నిధులు వెనక్కుపోయి అభివృద్ధి ఆగిపోయిన విషయం ప్రజలందరికీ తెలుసు. ఇప్పుడు ఎన్నికల్లేవు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలి. కరీంనగర్ అభివృద్ధి చేయాలని తపనతో పనిచేస్తున్నా. అందులో భాగంగా కరీంనగర్ కార్పొరేషన్ లోని గల్లీగల్లీలో ఇంటర్నల్ రోడ్లను ఏడాదిలో పూర్తి చేయాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నా.

జాతీయ స్థాయి విలు విద్య పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక..



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించిన పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్ఐ) అండర్-19 విభాగం రాష్ట్రస్థాయి విలువిద్య పోటీల్లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాల, వావిలాలపల్లికి చెందిన విద్యార్థిని కూన వందన ద్వితీయ స్థానం సాధించింది. ఈ విజయంతో డిసెంబరులో మహారాష్ట్రలోని అమరావతిలో నిర్వహించనున్న జాతీయస్థాయి విలువిద్య పోటీలకు ఆమె ఎంపికైంది. చిన్ననాటి నుంచే విలువిద్యపై ఆసక్తి పెంచుకున్న వందన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో నిరంతర సాధన చేస్తూ రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటింది. జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ద్వితీయ స్థానం సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిన వందనను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

కవితలో కాలం పలికిన స్వరం ...అందెశ్రీ

నవంబర్ 10...అందెశ్రీ ప్రథమ వర్ధంతి



తెలుగు నేలపై తన గొంతుతో, తన గీతాలతో ప్రజల గుండెల్లో నినదించిన పేరు అందెశ్రీ. అసలు పేరు అందె ఎల్లయ్య. విద్యా ప్రక్రియలో అడుగుపెట్టక పోయినా, ప్రజల మనస్సుల్లో పఠితుడైన కవి ఆయన. నిరక్షరాస్యుడైనప్పటికీ తన హృదయాన్ని కవిత్వంగా మార్చుకొని, తెలంగాణ భూమి, దాని భాష, దాని మనుషులు, దాని పోరాటాలకు స్వరం ఇచ్చిన అపూర్వ గేయకవి అందెశ్రీ. 1961 జూలై 18న అప్పటి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో ఆయన జన్మించారు. బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా పెరిగారు. చదువు లేకపోవడం ఆయన కవిత్వానికి అడ్డంకి కాలేదు. గొర్రెల కాపరిగా, తాపీ పనికూలీగా జీవనం సాగించిన ఈ కవి, తన అంతరంగంలోని వేదనను, ప్రకృతి పట్ల ప్రేమను, మానవతా విలువలను గీతాలుగా మలచాడు. నిజామాబాద్ ప్రాంతంలో తాపీ పని చేస్తున్నప్పుడు ఆయన పాటలు విన్న శృంగేరి మఠానికి చెందిన శంకర్ మహారాజ్ ఆయనను చేరదీసి, ఆయన ప్రతిభను వెలికితీశారు. ఆ పరిచయమే కవి జీవితాన్ని మలుపుతిప్పింది. అక్షరాలను నేర్చుకోకపోయినా, అక్షరాలకు అర్థం చెప్పిన కవి ఆయన. తన ఆశు కవిత్వం, స్వతంత్ర వాక్యనిర్మాణం, అంతర్భావం ఆయనను ప్రజాకవిగా నిలబెట్టాయి.

తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న రోజుల్లో, అందెశ్రీ గీతాలు ప్రజల్లో ఉత్సాహం నింపాయి. ఆయన గీతం "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" తెలంగాణ రాష్ట్ర గీతంగా గుర్తింపు పొందడం చారిత్రక ఘట్టం. ప్రతి విద్యాసంస్థలో, ప్రభుత్వ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయాన్నే ఆ గీతం ప్రతిధ్వనించడం ఆయన కవిత్వం ప్రజల్లో పొందిన స్థిరమైన స్థానం యొక్క సాక్ష్యం. అందెశ్రీ రచనల్లో మట్టి వాసన, మనిషి శ్వాస, భాష సౌందర్యం మిళితమై ఉంటాయి. ఆయన గీతాలు కేవలం వినోదం కోసం కాదు, అవి ప్రజల ఆత్మగీతాలు --- చైతన్యరాగాలు. "మాయమై పోతున్నాడమ్మా మనిషన్నవాడు" అనే గీతం (ఎర్ర సముద్రం సినిమా) సమాజంలో నశిస్తున్న మానవత్వంపై ఆయన ఆవేదనను ప్రతిబింబిస్తుంది. ఈ గీతాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు తెలుగు సిలబస్‌లో చేర్చడం ఆయన కవిత్వానికి లభించిన అంగీకారానికి చిహ్నం. "పల్లె నీకు వందనములమ్మో", "గలగల గజ్జెల బండి", "కొమ్మ చెక్కితే బొమ్మరా" వంటి పాటలు ఆయన సృజనలోని గ్రామీణ రసాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని ప్రతిఫలిస్తాయి. "జనజాతరలో మన గీతం", "యెల్లిపోతున్నావా తల్లి" వంటి పద్యాలు ఆయన లోని మానవతా కవి స్వభావానికి ఉదాహరణలు.

2006లో వచ్చిన 'గంగ' సినిమాకు ఆయన రాసిన పాటకు నంది పురస్కారం లభించింది. అదే సంవత్సరం నుంచి ఆయన పేరు రాష్ట్ర సరిహద్దులను దాటి ప్రతిధ్వనించింది. ఆయన ప్రతిభను గుర్తించిన కాకతీయ విశ్వవిద్యాలయం 2008లో గౌరవ డాక్టరేట్ అందజేసింది. ఆ తర్వాత అమెరికాలోని అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్, వాషింగ్టన్ డి.సి. వారిచే ఆయనకు గౌరవ డాక్టరేట్, లోకకవి బిరుదు లభించాయి.

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర విశిష్టమైనది. తెలంగాణ ధూంధాం కార్యక్రమ రూపశిల్పిగా ప్రజల్లో సాంస్కృతిక చైతన్యం రగిలించిన కవి ఆయన. ఆయనే ప్రజా గీతాల రూపంలో ఉద్యమానికి ఊపిరి పోశాడు. 2014లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరును పద్మశ్రీ పురస్కారం కోసం ప్రతిపాదించింది. 2025 జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయనకు రూ. కోటి నగదు పురస్కారం అందజేయడం ఆయన సాహిత్య కృషికి లభించిన గౌరవం. అందెశ్రీ సాహిత్యం మట్టిలోనుంచి మొలిచినది. అది భాషలో, బతుకులో, బంధాలలో, బతుకుబాటలో దాగి ఉన్న మానవ వేదనను ప్రతిబింబిస్తుంది. కవిత్వం అనేది పుస్తకాలలో ఉండే అక్షరం కాదని, పల్లెలో వినిపించే గళమని ఆయన నిరూపించారు. తన గీతాలతో తెలంగాణ సాంస్కృతిక ఆత్మకు రూపం ఇచ్చిన ఆయనకు, కవి కాకుండా ప్రజా భావజాలానికి ప్రతినిధి అనే విశేషణం సముచితమవుతుంది. సాహిత్య సృష్టులు ఆయన జీవితం --- ఆయన గీతాల్లో జలజీవన వేదన ఉంది, పల్లెల మనసు ఉంది, తెలంగాణ ఆత్మ ఉంది. నవంబర్ 10, 2025న ఆయన పరమపదించినా, ఆయన స్వరం తెలంగాణ మట్టి, గాలి, జలంలో ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. అందెశ్రీ కవిత్వం --- తెలంగాణ గళం, ప్రజల హృదయం.

సంగన భట్ల రామకృష్ణయ్య, ధర్మపురి

పోస్టర్ ఆవిష్కరణ..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని విశ్రాంతి భవనంలో జిల్లా కన్వీనర్ పల్లె శాంతిరాజ్, జిల్లా కన్వీనర్ రమేష్, జిల్లా నాయకులు బచ్చలి రాజయ్య ల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14న సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగంపల్లి హైదరాబాదులో సమావేశం జరుగుతుందని మండలంలోని అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క , అడ్లురి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు న్యాతరి శ్రీనివాస్, మంథని రమేష్, ఏనగందుల నాంపల్లి, పల్లె శ్రీనివాస్, న్యాతరి మహేందర్, మాటూరి రత్నం, న్యాతరి రాజకుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెం.14ను వెంటనే రద్దు చేయాలి..



కుదురుపాక పోశం స్టాఫ్ రిపోర్టర్ మంచిర్యాల

బీసీల ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వ పెత్తనం తగదు.. జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బీసీ నాయకులు ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.14ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. బీసీల ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వం పెత్తనం చేయడం సమంజసం కాదు నిబంధనల పేరుతో బీసీల స్వయం ప్రాతినిధ్యాన్ని దెబ్బతీస్తున్నారు ఈ జీవో బీసీల ఆత్మగౌరవాన్ని హాని చేసే విధంగా ఉందని మేం భావిస్తున్నాం

ఆత్మగౌరవ భవనాలపై సమావేశాలు కార్యకలాపాలు నిర్వహించే విషయంలో కులసంఘాల ట్రస్టులకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలివాటికి శాశ్వత హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పార్టీ పదవుల్లో అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పుకుంటున్నా, ఆత్మగౌరవ భవనాల విషయంలో మాత్రం ప్రభుత్వ పెత్తనంతో జోక్యం చేసుకోవడం సరికాదు ఇప్పటికైనా జీవో నెం14ను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాం.. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించక తప్పదని హెచ్చరిస్తున్నాము.. పాల్గొన్నవారు.. గుమ్ముల శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు..

తాడిచెర్ల ఏఎంఆర్‌లో ఘనంగా వార్షిక క్రీడా పోటీలు..

ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం

మల్హర్,ప్రత్యక్ష సాక్షి

మండల కేంద్రమైన తాడిచెర్ల కోల్ బ్లాక్ 1 ఏఎంఆర్ కంపెనీ 9వ వార్షికోత్సవ క్రీడా పోటీలు సోమవారం ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ కేవీఎన్ మూర్తి మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు.

మొబైల్ ఆన్‌లైన్ గేమ్స్ కంటే మైదాన క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ మేనేజర్ సురేష్ బాబు,



జీఎం మెకానికల్ విశ్వప్రసాద్, ఫిట్ ఇంజనీర్ కిషన్, సర్వే జీఎం సర్వోత్తమ్, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు, కంపెనీ ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా కాళీ మాతకు ప్రత్యేక పూజలు..



డి.ఆర్.స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ కాళీ నగర్ లో బెంగాలీ భక్తులు కాళీ మాతకు ఎంతో వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు కాళీ మాతకు ప్రత్యేక పూజలు ఆదివారం రాత్రి మొదలై సోమవారం ఉదయం 6 గంటల వరకు పూజలు నిర్వహించారు. బెంగాలీ భక్తులు ఇతర రాష్ట్రాల నుండి వచ్చి 24 గంటల ఉపవాస దీక్షలో ఉండి కాళీ పూజలో 108 దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు ఉపవాస దీక్షలో పాల్గొనడం వలన కోరిన కోర్కెలు నెరవేరతాయని భక్తుల నమ్మకం కాళీ మాతకు ఎంతో ఇష్టమైన హారతి నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొడ ధర్మేందర్, రీనా రాణి దాస్, కాశీనాథ్ చటర్జీ, ధనంజయ మండల్ హార్థన్ కార్ దేవ్ చటర్జీ రవీంద్ర మండల్ నిర్మల్ దాస్ సృజన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ బండి స్వామి

మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మల్హర్ మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు కారుపాకల కొమురమ్మ కుమారుడు కారుపాకల కొమురయ్య సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి భార్య, కుమారులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వపరంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కుటుంబానికి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.అనంతరం మృతదేహంపై కండువా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తిర్రి అశోక్, ఇందారపు సారయ్యతో పాటు అధిక సంఖ్యలో బంధువులు, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.



బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గంలో వరంగల్ జిల్లా నేతలకు పెద్దపీట

జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, కొండేటి శ్రీధర్



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గంలో వరంగల్ జిల్లాకు చెందిన పలువురు క్రియాశీలక నాయకులకు కీలక పదవులు లభించాయి. ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా గడ్డం మహేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధులుగా మార్టిన్ లూథర్ పోలేపాక, దామెర సదానందం, మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా గరిక మాధవి నియమితులయ్యారు.తమకు రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించినందుకు గాను నూతనంగా నియమితులైన వారు సోమవారం బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మరియు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ గార్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేలకు వారు పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మరియు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ వారికి శాలువాలు కప్పి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా దళిత సామాజిక వర్గాలలో బిజెపి విధానాలను బలంగా తీసుకెళ్లడానికి నూతన పదాధికారులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎస్సీ మోర్చా కీలక పాత్ర పోషించాలన్నారు.

తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానానికి నూతన పదాధికారులు ధన్యవాదాలు తెలుపుతూ, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాదాసు రాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, 14వ డివిజన్ నాయకులు జన్ను ఉదయ్ పాల్గొన్నారు.

లిబర్టీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం..



కిషన్ ప్రత్యక్ష సాక్షి, మహాదేవపూర్

కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) నందు ప్రజల సౌకర్యార్థం లిబర్టీ యూత్ అసోసియేషన్ తరపున కుర్చీలు (బెంచీలు) స్పాన్సర్ చేయడం జరిగింది. పిహెచ్‌సికి వచ్చే వృద్ధులు, రోగులు, గర్భిణీ స్త్రీలు గంటల తరబడి నిలబడి ఇబ్బంది పడుతున్నారని గమనించి, ప్రజా సేవా దృక్పథంతో ఈ కుర్చీలను అందించడం జరిగింది. ఇది కేవలం కుర్చీల విరాళం మాత్రమే కాదు, సామాజిక బాధ్యతకు నిదర్శనం. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తామని, యువత అంతా సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లిబర్టీ యూత్ అసోసియేషన్ సభ్యులు లేతకారి ప్రవీణ్, లేతకారి పవన్, చాకినారపు శంకర్, చాకినరపు వంశీ,రాము, శేఖర్ , రంజిత్,రమేష్, గణేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు

వరంగల్ నగరంలో ఘనంగా దీపావళి వేడుకలు..





ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ నగరంలో ఇంటింటా దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఇందులో భాగంగా నగరంలోని ఓ సిటీలో గల కోరే కుమారస్వామి బ్రదర్స్ తో కుటుంబ సభ్యులతో కలిసి నూతన వస్త్రములు ధరించి ఇంటిలో ఏర్పాటు చేసుకున్న దేవుని గదిలో నోము జరుపుకునే భక్తులు గదిని శుభ్రం చేసి తొట్టెకు బంతిపూలతో అలంకరించి కేదారేశ్వర వ్రతము బ్రాహ్మణులతో కేదారేశ్వర వ్రతం సాంప్రదాయ పద్ధతిలో వేదమంత్రాలతో ఈ యొక్క నోమును నోముకొని దేవునికి నైవేద్యం పెట్టిన నైవేద్యాన్ని పడి రూపంలో స్వామి వారి ముందు పెట్టి పూజా కొబ్బరికాయ కొట్టి బడిని తీసుకొని ఒక్కపొద్దు విడిచి అనంతరం ఇంటి ముందు దీపాలను వెలిగించి కుటుంబ సభ్యులతో బాణాసంచాలు టపాసులు కాల్చి ఆనందోత్సవాలను జరుపుకున్నారు

3లో

ఈ నట్స్‌ను ఎప్పుడైనా చూశారా..?

స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి..

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

నవంబర్ 22న హనుమకొండలోని కాలోజీ కళాక్షేత్రంలో నిర్వహించే స్వరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, పిలుపునిచ్చారు.

సోమవారం పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలోని రాజగృహలో ఆత్మీయ సమ్మేళన వాల్ పోస్టర్‌లను నిర్వాహకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమ్మేళనానికి మాజీ ఐపీఎస్ అధికారి డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, నియోజకవర్గంలోని స్వేరోస్ అనుబంధ సంఘాల ప్రతినిదులు అదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు....



థైరాయిడ్.. జీవక్రియల రారాజు



మనిషి శరీరంలో హార్మోన్లను సమతుల్యం చేయడంలో కీలకపాత్ర పోషించేదే థైరాయిడ్ గ్రంథి. ఇది సక్రమంగా పనిచేయకపోతే హార్మోన్లన్నీ అసమతుల్యంగా మారిపోతాయి. దీంతో శరీర భాగాలు సక్రమంగా పనిచేయవు. దీనివల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. అందువల్ల థైరాయిడ్%౫% పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రస్తుతం అధిక రక్తపోటు (బీపీ), డయాబెటిస్ వ్యాధుల్లానే థైరాయిడ్ సమస్య కూడా సాధారణంగా మారిపోయింది. ఈ సమస్యకు కచ్చితమైన కారణాలు లేవు. ఒక్కసారి థైరాయిడ్ సమస్య తలెత్తిందంటే జీవిత కాలం మందులు వాడాల్సిందే. వివిధ అనారోగ్యాలకు దారితీసే థైరాయిడ్ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రతి ఏటా మే 25న 'ప్రపంచ థైరాయిడ్ దినం'గా పాటిస్తున్నారు. దీన్ని పురస్కరించుకుని థైరాయిడ్ సమస్యలు ఎన్ని రకాలు, అవి రావడానికి కారణాలు, వాటి లక్షణాలు, థైరాయిడ్ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, అందుబాటులో ఉన్న చికిత్స విధానాల గురించి తప్పకుండా తెలుసుకోవాలి.

%థైరాయిడ్ గ్రంథి మనిషి శరీర జీవక్రియల్లో కీలకపాత్ర పోషిస్తుంది. మెడ భాగంలో సీతాకోకచిలుక ఆకారంలో ఉండే ఈ గ్రంథి థైరాయిడ్ హార్మోన్లను విడుదల చేస్తుంది. ఇవి మానవ జీవక్రియల్లో%౫% అంటే, మనిషి పుట్టిన దగ్గరనుంచి మెదడు అభివృద్ధి, ఎత్తు పెరుగుదల, బాలికల్లో రజస్వల కావడానికి, స్త్రీలలో నెలసరి, గర్భం దాల్చడం వంటి వాటిలో కీలకపాత్ర పోషిస్తాయి. అయితే, థైరాయిడ్ సమస్యలు పురుషులతో పోలిస్తే స్త్రీలలోనే అధికంగా కనిపిస్తాయి. అందువల్లే మహిళలు గర్భధారణకు ముందు తప్పనిసరిగా థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి. లేకపోతే తల్లికి థైరాయిడ్ సమస్య ఉంటే పుట్టబోయే బిడ్డలో మెదడు వృద్ధి చెందకపోవచ్చు. సాధారణంగా గర్భం దాల్చిన 11-12 వారాల తర్వాతనే కడుపులో ఉన్న శిశువులో థైరాయిడ్ గ్రంథి ఏర్పడుతుంది. అంటే అప్పటివరకు పిండం అభివృద్ధి తల్లి థైరాయిడ్ గ్రంథిపైనే ఆధారపడి ఉంటుంది. గర్భధారణ సమయంలో తల్లి తీవ్రమైన థైరాయిడ్ సమస్యతో బాధపడుతూ ఉంటే దాని ప్రభావం కడుపులో శిశువు మెదడుపై పడుతుంది. వైద్యులను సంప్రదించాలి థైరాయిడ్ ఉన్న మహిళలు గర్భం దాల్చినప్పుడు వెంటనే



ఎండోక్రైనాలజిస్ట్‌ను సంప్రదించాలి. వాళ్లు సూచించిన ప్రకారం థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి. ఎందుకంటే గర్భం దాల్చిన థైరాయిడ్ బాధిత గర్భిణులకు థైరాయిడ్ డోస్ వారి ఆరోగ్యస్థితి ఆధారంగా మార్చాల్సి ఉంటుంది. అంతేకాకుండా వారిని వైద్యులు సాధారణ గర్భిణుల కంటే జాగ్రత్తగా పర్యవేక్షించాల్సి ఉంటుంది.

థైరాయిడ్ లోపంతో అనారోగ్య సమస్యలు: ఎదుగుదల లోపిస్తుంది. బాలికలు రజస్వల కాకపోవడం. పిల్లలు ఎత్తు పెరగకపోవడం. గర్భధారణలో అవరోధాలు.

థైరాయిడ్‌లో రకాలు: ప్రధానంగా థైరాయిడ్‌లో మూడు రకాల రుగ్మతలు ఉంటాయి. 1. హైపో థైరాయిడ్, 2. హైపర్ థైరాయిడ్, 3. థైరాయిడ్ క్యాన్సర్. థైరాయిడ్ సమస్యను సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే రుగ్మతను నియంత్రణలో ఉంచవచ్చు. థైరాయిడ్ సమస్య ఉన్నవారికి ఎలాంటి పథ్యం అవసరం ఉండదు. ఎలాంటి ఆహార నియమాలు పాటించాల్సిన పనిలేదు. అన్నిరకాల ఆహార పదార్థాలు తీసుకోవచ్చు.

1. హైపో థైరాయిడ్: థైరాయిడ్ గ్రంథి నుంచి వెలువడే హార్మోన్ల స్థాయిలు రక్తంలో సాధారణం కంటే తక్కువగా ఉండే పరిస్థితి హైపో థైరాయిడ్ లేదా లో థైరాయిడ్. ఈ సమస్యను రక్త పరీక్ష ద్వారా నిర్ధారిస్తారు.

లక్షణాలు: బరువు పెరగడం. నీరసంగా, డల్‌గా ఉండటం. వెంట్రుకలు రాలిపోవడం. మహిళల్లో నెలసరి సక్రమంగా రాకపోవడం. గర్భధారణ సమస్యలు. మెడ దగ్గర వాపు. పిల్లల్లో హైపో థైరాయిడ్ లక్షణాలు

ఎదుగుదల లేకపోవడం. మెదడులో పరిపక్వత రాకపోవడం. బాలికల్లో రజస్వల సమస్య.

2. హైపర్ థైరాయిడ్: రక్తంలో ఉండాల్సిన మోతాదు కంటే ఎక్కువ స్థాయిలో థైరాయిడ్ హార్మోన్లు ఉండటమే హైపర్ థైరాయిడ్. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే శరీరంలో జీవక్రియలు దెబ్బతిని తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.

లక్షణాలు: బరువు పెరిగిపోవడం. ఊబకాయం రావడం.గుండెలో దడ. గుండె వేగంగా కొట్టుకోవడం. ఎక్కువగా ఆకలి వేయడం. కాళ్లు చేతులు వణకడం. వెంట్రుకలు రాలిపోవడం.

స్త్రీలలో నెలసరి సమస్యలు. గర్భధారణ సమస్యలు. అలసట. నీళ్ల విరేచనాలు. సరిగ్గా నిద్ర పట్టదు.

ప్రధాన కారణాలు: ఆటో ఇమ్యూనిటీ అనేది సర్వసాధారణ కారణంగా చెప్పవచ్చు. అంటే మన శరీరం మన కణజాలానికి వ్యతిరేకంగా యాంటిబాడీస్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరు దెబ్బతింటుంది. దానినుంచి విడుదలయ్యే హార్మోన్లలో వ్యత్యాసాలు ఏర్పడతాయి. వీటివల్ల హైపో లేదా హైపర్ థైరాయిడ్ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలుంటాయి. అయితే ఈ ఆటో ఇమ్యూనిటీ సమస్య వంశ పారంపర్యంగా వచ్చే అవకాశం ఉంటుంది. అదికాకుండా ఏదైనా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా థైరాయిడ్ వచ్చే అవకాశాలు ఉంటాయి. శరీరంలో అయోడిన్ స్థాయిలు తగ్గితే కూడా థైరాయిడ్ సమస్య ఏర్పడుతుంది. థైరాయిడ్ సమస్యలకు వయసుతో సంబంధం లేదు. ఏ వయసు వారికైనా రావచ్చు. కడుపులో ఉన్నప్పుడు శిశువుకు థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పరిపక్వత చెందకపోతే ఆ శిశువుకు పుట్టుకతోనే థైరాయిడ్ సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. నవజాత శిశువుల్లో థైరాయిడ్ లక్షణాలు కనిపించవు. కాబట్టి, పుట్టిన వెంటనే శిశువుకు కచ్చితంగా థైరాయిడ్ పరీక్షలు కూడా చేస్తారు.

నిర్ధారణ పద్ధతులు: థైరాయిడ్ సమస్యను రక్తపరీక్షల ద్వారా నిర్ధారిస్తారు. సాధారణంగా థైరాయిడ్ హార్మోన్లను టీ3, టీ4, టీఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్)గా పిలుస్తారు. థైరాయిడ్ టెస్టులు చేసినప్పుడు టీ3, టీ4, టీఎస్‌హెచ్ విలువల ఆధారంగానే రోగికి ఏరకమైన థైరాయిడ్ ఉందో నిర్ధారిస్తారు. టీ3, టీ4 తక్కువగా ఉండి, టీఎస్‌హెచ్ ఎక్కువగా ఉంటే వారికి లో థైరాయిడ్ లేదా హైపో థైరాయిడ్ ఉన్నట్టుగా నిర్ధారిస్తారు. అదే హైపర్ థైరాయిడ్ రోగుల్లో అయితే టీ3, టీ4 ఎక్కువగా ఉండి, టీఎస్‌హెచ్ తక్కువగా ఉంటుంది. థైరాయిడ్ గ్రంథిలో వాపు ఉంటే అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా నిర్ధారిస్తారు.

చికిత్సా విధానం: థైరాయిడ్ స్థాయిలు, వాటికి సంబంధించిన యాంటిబాడీస్ ఆధారంగా చికిత్స చేయాల్సి ఉంటుంది. సాధారణంగా థైరాయిడ్ లక్షణాలు ఉండి, టీఎస్‌హెచ్ స్థాయిలు ఎక్కువగా ఉంటే వెంటనే చికిత్స మొదలుపెట్టాలి. ఒక్కసారి థైరాయిడ్ చికిత్స ప్రారంభిస్తే ఇక జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుంది. హైపో థైరాయిడ్, హైపర్ థైరాయిడ్ రోగులకు చికిత్సా విధానం వేర్వేరుగా ఉంటుంది. లో థైరాయిడ్ రోగులకు 'థైరాక్సిన్' అనే థైరాయిడ్ హార్మోన్ మాత్రలు ఇస్తారు. రోగి రక్తంలోని థైరాయిడ్ విలువల ఆధారంగా మాత్రల డోసు సూచిస్తారు. ఇక హైపర్ థైరాయిడ్ రోగులకు మూడు రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఒకటి థైరాయిడ్ మాత్రలు ఇవ్వడం. రెండోది 'రేడియో అయోడిన్ అబ్లేషన్' ఇస్తారు. ఇది చుక్కల మందు రూపంలో ఉంటుంది. ఈ మందు వేయడం వల్ల అధిక పరిమాణంలో ఉన్న థైరాయిడ్ హార్మోన్లు సాధారణ స్థాయికి వస్తాయి. థైరాయిడ్ గ్రంథిలో వాపు వచ్చి పరిమాణం పెరిగినప్పుడు శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. అయితే గ్రంథి పరిమాణం పెద్దగా ఉన్న ప్రతి ఒక్కరికీ సర్జరీ అవసరం ఉండదు. కొంతమందికి మాత్రమే కొన్ని సందర్భాలలో శస్త్రచికిత్స అవసరమవుతుంది.



సప్లిమెంట్లు.. సపరేటు!

ఈ మధ్యకాలంలో చాలామంది 'సప్లిమెంట్లు' తీసుకుంటున్నారు. ఆహారంతో శరీరానికి తగినన్ని పోషకాలు అందక.. మాత్రలను ఆశ్రయిస్తున్నారు. అయితే, మహిళల వయసును బట్టి.. పోషకాల అవసరాలు వేరు వేరుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. టీనేజర్లతో పోలిస్తే.. మెనోపాజ్‌కు చేరిన మహిళల శరీర తత్వం వేరుగా ఉంటుందని అంటున్నారు. కాబట్టి, సప్లిమెంట్లు కూడా సపరేటుగా తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. టీనేజీ అమ్మాయిలకు ఐరన్, కాల్షియం ఎక్కువ అవసరం. నెలసరి సమయంలో వీరు రక్తం ఎక్కువగా కోల్పోతారు. కాబట్టి, ఐరన్.. రక్తహీనతను తగ్గిస్తుంది. అదే సమయంలో కాల్షియం.. ఎముకల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

పెళ్లయిన మహిళలకు ఫోలిక్ యాసిడ్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ డి చాలా అవసరం. ముఖ్యంగా.. గర్భధారణ కోసం న్యూరల్ ట్యూబ్ లోపాల నివారణకు ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా తీసుకోవాలి. ఇక హార్మోన్ల సమతుల్యతకు ఒమేగా-3 సహాయపడుతుంది. కాల్షియం శోషణకు విటమిన్ డి.. సహకరిస్తుంది. రోగ నిరోధక శక్తిని బలపరుస్తుంది. గర్భధారణ సమయంలో ఐరన్, డీహెచ్ఏ, ఫోలిక్ యాసిడ్‌తోపాటు అయోడిన్‌తో కూడిన ప్రీనేటల్ మల్టీవిటమిన్లను తీసుకోవడం మంచిది. ఇవి గర్భస్థ శిశువులో మెదడు పెరుగుదలకు తోడ్పడతాయి. ప్రసవ సమస్యలను నివారించడంలో సాయపడతాయి.పెరిమెనోపాజ్, మెనోపాజ్ దశలో ఉన్న మహిళల్లో ఎముకల సాంద్రత తగ్గడం, మానసిక స్థితిలో మార్పులు రావడం, అలసట పెరగడం వంటి సమస్యలు చుట్టుముడతాయి. ఇలాంటి సమయంలో విటమిన్ బి, డి, కాల్షియం, మెగ్నీషియం చాలా అవసరం.ఇక వృద్ధులు విటమిన్ బి12, డి3తోపాటు కాల్షియం సప్లిమెంట్లు తీసుకోవాలి. ఇవి బోలు ఎముకల వ్యాధిని ఎదుర్కోవడంలో సాయపడతాయి. నాడీవ్యవస్థ ఆరోగ్యానికి హామీ ఇస్తాయి.



ఈ నట్స్‌ను ఎప్పుడైనా చూశారా..?

అనేక అద్భుతాలు చేస్తాయి.. విడిచిపెట్టకుండా తినండి..!

నట్స్.. ఈ పేరు చెప్పగానే మనకు బాదం, జీడిపప్పు, వాల్ నట్స్ గుర్తుకు వస్తాయి. కానీ మనకు తెలియని ఇంకా ఎన్నో రకాల నట్స్ మనకు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో మెకడేమియా నట్స్ కూడా ఒకటి. ఇవి వెన్న రుచిని కలిగి ఉంటాయి. క్రీమ్ లాగా అనిపిస్తాయి. ఎంతో రుచిగా ఉండడమే కాదు అనేక పోషకాలను కూడా అందిస్తాయి. మెకడేమియా నట్స్‌లో క్యాలరీలు, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మెకడేమియా నట్స్‌లో వోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఈ కొవ్వులు మన శరరీంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

ఆర్థరైటిస్ ఉన్నవారికి..: మెకడేమియా నట్స్‌లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ నట్స్ మేలు చేస్తాయి. మెకడేమియా నట్స్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్లేవనాయిడ్స్, టోకోట్రియనోల్స్ జాబితాకు చెందుతాయి.

అలాగే ఈ నట్స్‌లో విటమిన్ ఇ కూడా అధికంగానే ఉంటుంది. ఇవన్నీ శరీరానికి హాని చేసే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల క్యాన్సర్, డయాబెటిస్, నాడీ సంబంధ సమస్యలు రాకుండా ఉంటాయి. ఈ నట్స్‌లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

మెదడు పనితీరుకు..: మెకడేమియా నట్స్‌లో ఒమెగా 7 తోపాటు ఒమెగా 9 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. దీంతో మతిమరుపు తగ్గుతుంది. చిన్నారులు అయితే చురుగ్గా పనిచేస్తారు. మెదడు యాక్టివ్‌గా మారి చదువుల్లో రాణిస్తారు. తెలివితేటలు పెరుగుతాయి. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. డిప్రెషన్, ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలు ఉన్నవారు ఈ నట్స్‌ను తింటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ నట్స్‌ను తినడం వల్ల మూడ్ మారుతుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది.

బరువు తగ్గేందుకు..: అధిక బరువు ఉన్నవారికి ఈ నట్స్‌ను వరం అనే చెప్పవచ్చు. ఈ నట్స్‌లో క్యాలరీలు, కొవ్వులు అధికంగా ఉన్నప్పటికీ ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బరువు తగ్గేలా చేస్తాయి. రోజూ గుప్పెడు మెకడేమియా నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుందని, అధిక బరువు తగ్గుతారని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో తేలింది. ఈ నట్స్ వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడి కొవ్వు కరుగుతుంది. ఫలితంగా బరువు తగ్గి నియంత్రణలో ఉంటుంది. మెకడేమియా నట్స్‌ను తింటే జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మెకడేమియా నట్స్ వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

ప్రకృతి మనకు అందించిన వరం.. నేరేడు చెట్టు..

దీని ఆకులతో ఏయే లాభాలు కలుగుతాయంటే..?



ఈ సీజన్‌లో మనకు అధికంగా లభించే పండ్లలో నేరేడు పండ్లు కూడా ఒకటి. గ్రామీణ ప్రాంతాల్లో మనకు ఇవి విరివిగా లభిస్తాయి. చాలా మంది ఇళ్లలో చెట్లు ఉంటాయి కనుక డబ్బు పెట్టకుండానే ఈ పండ్లను తినవచ్చు. నగరాలు, పట్టణాల్లో ఉండేవారు తమకు అందుబాటులో ఉన్న వర్తకుల వద్ద ఈ పండ్లను కొని తినాల్సి ఉంటుంది. అయితే ఈ పండ్లు అందించే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. ఇక నేరేడు పండ్లు మాత్రమే కాదు ఈ చెట్టు ఆకులు కూడా మనకు ఎంతగానో పనిచేస్తాయి. ముఖ్యంగా ఆయుర్వేద ప్రకారం ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. నేరేడు ఆకులతో అనేక రకాల అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

షుగర్ నియంత్రణకు..: డయాబెటిస్ ఉన్నవారికి నేరేడు ఆకులు ఒక వరంగానే చెప్పవచ్చు. నేరేడు ఆకుల్లో జాంబోలైన్, జాంబోసైన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర నెమ్మదిగా విడుదల అయ్యేలా చేస్తాయి. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. నేరేడు ఆకులను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. నేరేడు ఆకుల నుంచి రసం తీసి పావు టీస్పూన్ మోతాదులో భోజనానికి ముందు సేవించవచ్చు. లేదా ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు భోజనానికి 30 నిమిషాల ముందు ఒక కప్పు మోతాదులో తాగుతుండాలి. ఇలా చేస్తుంటే డయాబెటిస్ అదుపులో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

జీర్ణ సమస్యలకు..: నేరేడు ఆకుల్లో ఉండే సమ్మేళనాలు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. నేరేడు ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే విరేచనాల నుంచి బయట పడవచ్చు. పేగుల్లో మలం సరిగ్గా కదులుతుంది. మలబద్దకం సైతం తగ్గుతుంది. నేరేడు ఆకుల నీళ్లను తాగడం వల్ల జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లతోపాటు బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. నేరేడు ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నోరును ఆరోగ్యంగా ఉంచుతాయి. నేరేడు ఆకులను నేరుగా నమిలి తింటుండాలి. దీంతో నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

ఆర్థరైటిస్ నొప్పులకు..: నేరేడు ఆకుల్లో ఉండే బయో యాక్టివ్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. అందువల్ల ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగుతున్నా లేదా ఈ ఆకుల పేస్ట్‌ను వేసి కట్టు కడుతున్నా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. వాపులు కూడా తగ్గుతాయి. అలాగే నేరేడు ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. నేరేడు ఆకుల నీళ్లను రోజూ తాగడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. ఇలా నేరేడు పండ్లు మాత్రమే కాదు, నేరేడు చెట్టు ఆకులు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి.

డిసెంబర్ 9న చలో హైదరాబాద్‌ని విజయవంతం చేయండి

ఆదివాసి కోలావార్ జాతీయ చైర్మన్ బురుష పోచయ్య పిలుపు



తిరుపతి, ప్రత్యక్ష సాక్షి మంచిర్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్

వేమనపల్లి మండల కేంద్రంలో ఆదివాసి కోలావార్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా బురుస. పోశయ్య. ఆదివాసి కొలవార్ సంఘం. జాతీయ చైర్మన్ ఆదివాసీల ఆస్తిత్వం కోసం యువత, భవిష్యత్తు కోసం ఆదివాసీ గిరిజనుల తమ హక్కుల కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. పాలకులు గిరిజన ఆదివాసీలను అనుగదొక్కుతున్నారు వారి హక్కులను కాలరాస్తున్నారు వారి చట్టాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు అని పోచయ్య విమర్శించారు, ఆదివాసీలపై ఎన్నికల సమయంలో కపట ప్రేమను చూపిస్తూ గద్దెనకుతున్నారు, ఎన్నికల తర్వాత ఆదివాసీలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసులు చేస్తున్న వ్యవసాయ పోడు భూములకు, నేటి వరకు పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు, కొన్ని దశాబ్దాల కాలం నుండి భూమిని నమ్ముకుని సాగు చేస్తు జీవిస్తున్నప్పటికీ కూడా కేంద్ర, రాష్ట్ర, పాలక ప్రభుత్వాలు ఆదివాసి చట్టాలను నేటి వరకు అమలు చేయకపోవడం సోషనీయమన్నారు, ఆదివాసి బిడ్డలు తలుచుకుంటే ఏ ప్రభుత్వం కూడా నిలబడదని పోశయ్య హెచ్చరించారు, కాబట్టి పాలకులారా ఖబర్దార్ అంటూ పాలకులు ఇప్పటికైనా ఆదివాసీల చట్టాలను అమలు చేసి వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపైన బాధ్యత ఉన్నదన్నారు గిరిజన బిడ్డలు ఏజెన్సీ ప్రాంతాలలో కొన్ని దశాబ్దాల తరబడి సాగు చేస్తున్న వ్యవసాయ అటవీ భూములకు నేటి వరకు పట్టాలు ఇవ్వలేదని ఆరోపించారు అంతేకాకుండా టైగర్ జోన్ పేరుతో, 49 +శీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు పట్టుకొచ్చేసి ఈరోజు ఆదివాసీల పైన అటవీశాఖ తో దాడులు చేపిస్తూ భూములు లాక్కోవడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు,

ఈ ఇలాంటి దుర్మార్గమైన ఆలోచన మానుకోవాలని లేని విడల ఆదివాసీలు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు, ఆదివాసులు చేస్తున్న వ్యవసాయ అటవీ భూములకు ఇప్పటికైనా 2005 అటవీ హక్కుల చట్టం కింద పట్టాలు ఇవ్వాలని ఆదివాసులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఆదివాసీలు నివసించడానికి ఇల్లు నిర్మించాలని కోరారు, ఆదివాసుల పైన అటవీ వేధింపులు నిలిపివేయాలన్నారు ఇలాంటి ఆలోచనలు పాలకులు మానుకోవాలని అక్రమ కేసులు వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒడ్డెక్కే దాకా ఓడ మల్లప్ప ఒడ్డెక్కినంక బోడ మల్లప్ప అన్న చందంగా వ్యవహరిస్తున్నారని అన్నారు అంటే ఎన్నికలు వచ్చిన తర్వాత ప్రజలు కావాలి, వారి ఓట్లు కావాలి, అధికారంలో రావాలి, కానీ ఎన్నికల అనంతరం వారి సమస్యలను పట్టించుకోకపోవడం లేదు ఇది చాలా బాధాకరమైనటువంటి విషయమని తెలిపారు ఇప్పటికైనా బేషరతుగా అటవీ హక్కుల చట్టాలను అమలు చేసి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి మా ఆదివాసీల సత్తా ఏందో డిసెంబర్ 9న హైదరాబాద్ సభలో చూపిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కొడిపే వెంకటేష్ అధ్యక్షత వహించగా జాతీయ అధ్యక్షులు బురుస పోచయ్య. మాట్లాడారు ఈ కార్యక్రమంలో చింతపురి మల్లేష్, మండల అధ్యక్షులు, వెంకటేష్, తిరుపతి, మల్లేష్, శంకర్, రమేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి నిరాదరణ.. సమస్యల పరిష్కారమా..? లేక నమ్మకం సడలడమా..?



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని మండల స్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ప్రతి సోమవారం ప్రజావాణి' కార్యక్రమం పట్ల ప్రజల్లో ఆశించిన స్థాయిలో స్పందన కరువైంది. ముఖ్యంగా మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి అర్జీలు పెద్దగా రాకపోవడం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అసలు ప్రజల మౌనానికి కారణమేంటి?, సమస్యలు లేనట్టా?, గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, పింఛన్లు, భూ సమస్యలు వంటి ఇబ్బందులు నిత్యం వ్యక్తమవుతూనే ఉన్నాయి. అలాంటప్పుడు అర్జీలు రాకపోవడానికి ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకపోవడమే కారణం కాదన్నది స్పష్టమవుతోంది.వ్యవస్థపై నమ్మకం సడలిందా?, గతంలో ఇచ్చిన అర్జీలకు మోక్షం లభించకపోవడం, అధికారుల చుట్టూ తిరిగినా పనులు కాకపోవడం వంటి పరిణామాలు ప్రజలను నిరాశకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది. "ఇచ్చిన వినతి పత్రాలకు పరిష్కార లభిస్తుందనే నమ్మకం లేకపోవడం" వల్లే ప్రజలు కార్యాలయాల వైపు చూడటం మానివేశారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు దేవాలయాల వంటివి. కానీ, అర్జీలు స్వీకరించే వేదికలు వెలవెలబోతుండటం పాలనా వ్యవస్థపై ప్రజల నమ్మకం సడలుతుందనడానికి నిదర్శనం. ఒకవేళ సమస్యలు పరిష్కారమవుతున్నాయని అధికారులు భావిస్తే, క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యం ఎందుకు తగ్గిందో సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది.ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలపై నిర్దిష్ట కాలపరిమితిలోగా స్పందించి, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలను అర్జీదారులకు తెలియజేయాలి.ప్రజల్లో మళ్లీ నమ్మకం కలిగించేలా అధికారులు గ్రామాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి, సమస్యల పరిష్కారంలో పారదర్శకతను పాటించాలి. ప్రజావాణి కేవలం ఒక తంతుగా కాక, ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సార్థకత సంతరించుకున్నప్పుడే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య నమ్మకం బలపడుతుంది.

కేసీఆర్ పాలనలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి : ఎమ్మెల్యే మాధవరం



ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి, (కూకట్‌పల్లి)

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వతనగర్ వాసుల సౌకర్యార్థం సున్నం చెరువు పార్కు వద్ద రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక వసతుల పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గతంలో శంకుస్థాపనలు చేసి ప్రారంభించిన అభివృద్ధి పనులు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నత్తనడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కూడా ప్రభుత్వం సరైన నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, వారి సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు లింగాల అయిలయ్య, బాబా, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మంత్రులను ఎమ్మెల్యేను కలిసిన బీసీ సంక్షేమ సంఘం దొగ్గని శ్రీధర్

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్



దీపావళి పండుగను పురస్కరించుకొని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని, కరీంనగర్ శాసనసభ సభ్యులు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి బీసీ సంక్షేమ సంఘం దొగ్గలి శ్రీధర్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం వారితో మాట్లా డుతూ 2027వ సంవత్స రంలో మహాత్మ జ్యోతిబా ఫూలే మైదానంలో జ్యోతి బాఫూలే సావిత్రిబాయి ఫూలే ఆది దంపతుల విగ్రహాలు నెలకొల్పాలని గత మూడు సంవత్సరాల నుండి వినతిపత్రం ఇచ్చినా కూడా చెత్త కుప్పకే పరిమితమ య్యాయి కానీ దానిని మంత్రులు స్థానిక ఎమ్మెల్యే కూడా మాకెందుకులే అని వదిలి వేసుకుంటూ వస్తు చేశారు న్నారు. ఇప్పుడైనా మంత్రులు మరియు స్థానిక ఎమ్మెల్యే గారు స్పందించి వారి జయంతి వర్ధంతి లకు జ్యోతిబాఫూలే సావిత్రి బాయి ఫూలే ఆది దంపతుల విగ్రహాలు నెలకొల్పాలని కోరారు.

గంగాపురిలో మొక్కలు నాటిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

డే కేర్ సెంటర్‌లో వృద్ధులతో కేక్ కటింగ్.. పండ్ల పంపిణీ

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రెండవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, మానవతా సేవా కార్యక్రమాలను నిర్వహించారు. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సుర ప్రవంతి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పాండ్రాల రాజు నేతృత్వంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. అనంతరం మంథనిలోని డే కేర్ సెంటర్‌లో వృద్ధుల సమక్షంలో రెండవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.

అనంతరం వారికి కేక్, అరటిపండ్లు పంపిణీ చేశారు. వృద్ధులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. వృద్ధులకు ప్రేమాభిమానాలు పంచడం, వారి పట్ల ఆప్యాయత చూపడం సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం చేపట్టడమే కమిటీ ప్రధాన ఉద్దేశమని ప్రతినిధులు పేర్కొన్నారు. సంస్థ రెండవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటడం, వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పాండ్రాల రాజు, జిల్లా ఇన్‌చార్జ్ తోగరి సురేష్, జిల్లా సమన్వయకర్త డి. అశోక్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేగోలపు సురేష్, జిల్లా అధికార ప్రతినిధి కాశిపేట శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ల సనిల్, యాసం శ్రావణ్, జిల్లా కార్యదర్శి బూడిద అనిల్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కల దేవేందర్, మంథని నియోజకవర్గ అధ్యక్షుడు అరెంద శ్రీకాంత్, మంథని డివిజన్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎల్పుల సామ్రాట్ పాల్గొన్నారు. అలాగే నాలుగో వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి, రమేష్ బాబు, ఆశా వర్కర్ వేముల శ్రీదేవి, సదాశివ, ఆర్పీలు గడిపెల్లి శ్యామల, గోరంట్ల స్రవంతి, అంగన్‌వాడీ టీచర్లు ఎరుకల శోభారాణి, గుండేటి శంకరమ్మ, కొండ రవి, కొండ వెంకటేష్, కొండ వేణు, ఆవుల ప్రదీప్‌లు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో బస్‌షెల్టర్ లేదు.. ప్రయాణికుల తీవ్ర ఇబ్బంది..

రూ.25 కోట్లతో రోడ్డు నిర్మించినా అందని ప్రయాణికుల సౌకర్యాలు

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్



ఐదారు నెలలుగా బస్‌షెల్టర్ లేక ప్రజల ఇబ్బందుల వెలగని సెంట్రల్ లైటింగ్.. తరచూ ప్ర.మాదాల సింగరేణి యాజమాన్యం, గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోవడం లేదని విమర్శలు. మంథని--పెద్దపల్లి ప్రధాన రహదారిపై ఉన్న రాజాపూర్ గ్రామంలో బస్‌షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారిపై బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులకు కనీసం నిలబడేందుకు నీడ కూడా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.సింగరేణి యాజమాన్యం సుమారు రూ. 25 కోట్ల వ్యయంతో నూతన రహదారిని నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే రహదారి నిర్మాణం పూర్తయి ఐదారు నెలలు గడుస్తున్నా ప్రయాణికులకు అవసరమైన బస్‌షెల్టర్ ఏర్పాటు చేయకపోవడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బస్‌షెల్టర్ నిర్మించాలని గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. అటు సింగరేణి యాజమాన్యం సైతం ఈ సమస్యను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు నూతన రహదారి మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినప్పటికీ లైట్లు వెలగకపోవడంతో రాత్రివేళ వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటూ ప్రజలు గాయాలపాలవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి రాజాపూర్‌లో వెంటనే బస్‌షెల్టర్ నిర్మించాలని, సెంట్రల్ లైటింగ్ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మంథని నియోజకవర్గ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ తీసుకుని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రాజాపూర్ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

దళిత సర్పంచ్ కుటుంబంపై దుర్భాషలను సహించేది లేదు

24 గంటల్లో అరెస్ట్ చేయాలని మాదిగ మహా శక్తి కోర్ కమిటీ, న్యాయవాదుల డిమాండ్



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మండల పరిధిలోని పుట్టపాక గ్రామానికి చెందిన సర్పంచ్ కన్నూరి రాజబాబు, ఆయన కుటుంబ సభ్యులపై నగరంపల్లి ఉపసర్పంచ్ పోరెడ్డి తిరుపతి రెడ్డి దుర్భాషలాడి, కులం పేరుతో అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ పుట్టపాక ప్రధాన రహదారిపై నిరసనకారులు భారీ రాస్తారోకో నిర్వహించారు. ఇదే క్రమంలో బాధిత కుటుంబాన్ని మాదిగ మహా శక్తి కోర్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు, దళిత సంఘాల నాయకులు పరామర్శించి, వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాదిగ మహా శక్తి కోర్ కమిటీ సభ్యులు అసంపల్లి శ్రీనివాస్ వాసు మాట్లాడుతూ.. పుట్టపాక గ్రామానికి చెందిన కన్నూరి అభిరామ్ విద్యాధర్ ఆదివారం సాయంత్రం మంథని పట్టణం నుంచి బైక్ పై వస్తున్న క్రమంలో, పోరెడ్డి తిరుపతి రెడ్డి, వీరారెడ్డి, కన్నూరి తిరుపతి ప్రయాణిస్తున్న కారుతో ప్రమాదకరంగా ఢీకొట్టే ప్రయత్నం చేశారని తెలిపారు. ఈ విషయమై తమ బంధువైన కన్నూరి తిరుపతిని పుట్టపాకలో "ఎందుకు ఇలా ప్రమాదానికి గురిచేస్తున్నారు?" అని ప్రశ్నించగా, పోరెడ్డి తిరుపతి రెడ్డి ఫోన్ లాక్కుని విచక్షణారహితంగా కులం పేరుతో కుటుంబ సభ్యులతో కలిపి తీవ్రంగా దూషించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు.

అనంతరం సీనియర్ న్యాయవాదులు బూడిద మల్లేష్, పెద్దెల్లి ప్రకాష్ మాట్లాడుతూ..గతంలో రౌడీషీట్ కలిగి ఉన్న తిరుపతి రెడ్డిపై పోలీస్ శాఖ వెంటనే స్పందించి 24 గంటల్లోగా చట్టపరంగా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితునికి మద్దతుగా న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు తరలివచ్చినట్లు తెలిపారు. మాదిగ సామాజిక వర్గాన్ని భయభ్రాంతులకు గురిచేసే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలో పౌరులందరికీ సమాన హక్కులు ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ కుల వివక్ష ఇంకా కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతటి శక్తులైనా చట్టం ముందు సమానమేనని స్పష్టం చేశారు.

స్థానిక రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెంటనే జోక్యం చేసుకుని పోలీస్ శాఖకు తగిన ఆదేశాలు ఇవ్వాలని, ఘటనకు కారకులైనా వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీతో పాటు హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని, లేనిపక్షంలో ముఖ్యమంత్రి, గవర్నర్‌లకు ఫిర్యాదు చేయడంతో పాటు నియోజకవర్గవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాదిగ మహా శక్తి కోర్ కమిటీ నాయకులు అసంపల్లి శ్రీనివాస్, వాసు, సీనియర్ న్యాయవాదులు బూడిద మల్లేష్, పెద్దెల్లి ప్రకాష్, అడ్వకేట్ అడ్వైసర్ అసంపల్లి రవి, అడ్వకేట్ ఇరుగురాల సంతోష్, గడ్డం సునీల్ కుమార్, సీనియర్ దళిత నాయకులు, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ బూడిద రాజన్న, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కిష్టయ్యకు సిఎంఆర్ఎఫ్ చిక్కును అందజేసిన ఎమ్మెల్యే వినోద్

తిరుపతి, ప్రత్యక్ష సాక్షి మంచిర్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్



నెన్నెల మండలం, కొత్తూరు గ్రామానికి, చెందిన తొడసం కిష్టయ్యకు. రూపాయలు 23 వేల సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం కింద ప్రభుత్వం మంజూరు చేసింది, ఈ చెక్కును బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గారు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారిని ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని ఆయన తెలిపారు, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని పేద ప్రజల కోసమే మా ప్రభుత్వం ఉందని అన్నారు..

పేదలకు వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని సిఎంఆర్ఎఫ్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పాడు ఆయనతోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలీల్, శ్రీనివాస, రమేష్, శంకర్, మల్లయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు,

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com